# అండగా..

> లాక్‌డౌన్ నేపథ్యంలో వలస, రోజువారి కూలీల జీవనం దుర్భరంగా మారింది. పూట గడవడం కష్టమైంది. దాచుకున్న డబ్బులు కాస్త అయిపోవడంతో ఆకలితో అలమటిస్తున్నారు. ఆదుకునే వారి కోసం ఎదురుచూస్తున్నారు. స్థానికులు, కులసంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఇచ్చిన సమాచారంతో కర్నూలు పార్లమెంటు నియోజక వర్గం మాజీ ఎంపీ బుట్టా రేణుక వారికి అండగా నిలిచారు. బుట్టా ఫౌండేషన్ తరపున ఆదుకుంటుండడం చూసిన మరికొందరు ఆమె నుంచి స్ఫూర్తి పొందారు. వారు కూడా చేతనైనంత సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు.

**బుట్టా ఫౌండేషన్**



బుట్టా రేణుక వర్గీయుడు పేలాల రాఘవేంద్ర కర్నూలు నగరం అశోక్ నగర్‌లోని బీహార్ వలస కార్మికులకు పది రోజులకు సరిపడా నిత్యావసరాలను అందజేశారు. బుట్టా ఫౌండేషన్ నుంచి స్ఫూర్తి పొంది తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు.

## గూడూరులో..

బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా గూడూరు మండల కేంద్రంలోని నిరుపేదలకు గూడూరు మునిసిపల్ కమిషనర్ ప్రహ్లాద్, ఎస్ఐ నాగార్జున నిత్యావసరాలు పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో మాజీ ఎంపీ బుట్టా రేణుక బుట్టా ఫౌండేషన్ ద్వారా పేదలను ఆదుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానికులు సుధాకర్, కె.రవిప్రతాప్ ఇంటింటికి వారానికి సరిపడా బియ్యం, నూనె, కందిబ్యాళ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యేసురాజు, టి.ఎస్.రాజు, బి.ప్రవీణ్, మునిస్వామి, అర్జున్, మధుకర్, దండు శేషు పాల్గొన్నారు.





## పత్తికొండలో..

పత్తికొండ మండలకేంద్రంలోని 50 నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుట్టా ఫౌండేషన్ ప్రతినిధి బసలింగప్ప మాట్లాడుతూ లాక్‌డౌన్ నేపథ్యంలో నిరుపేద కుటుంబాలకు పూట గడవడం కష్టంగా మారిందని, మాజీ ఎంపీ బుట్టా రేణుక సూచన మేరకు బుట్టా ఫౌండేషన్ ద్వారా వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఫౌండేషన్ కార్యకర్తలు అసిఫ్, మహమ్మద్ ఇంటింటికి నిత్యావసరాలు పంపిణీ చేశారు.

## సి. బెళగల్‌లో ఇటుక బట్టీ కార్మికులకు..

ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చి సి.బెళగల్‌లోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న 70 కుటుంబాలకు పది రోజులకు సరిపడా నిత్యావసరాలను ఏఎస్ఐ మస్తాన్ అందజేశారు. ఒరిస్సా కుటుంబాల కష్టాలను మాజీ ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి బుట్టా ఫౌండేషన్ ద్వారా ఆదుకున్నారని వైసీపీ మండల నాయకులు ఎర్రన్న తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారెప్ప, నాగరాజు, సుధాకర్, మద్దిలేటి, దస్తగిరి పాల్గొన్నారు.




మిగతా 2వ పేజీలో..

www.chenetamitra.com

## కోసిగిలో కూరగాయల పంపిణీ..



కోసిగిలో వలస కార్మికుల కుటుంబాలకు బుట్టా యూత్, బుట్టా ఫౌండేషన్, శాంతి నగర్ యూత్ ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ చేశారు. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేదలకు బియ్యాన్ని పంపిణీ చేసిందని, అయితే తాము బుట్టా ఫౌండేషన్ తరుపున **500** కుటుంబాలకు ఇంటింటికి తిరిగి కూరగాయలు అందిస్తున్నామని బుట్టా యూత్ ప్రతినిధి ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో బుట్టా యూత్ సభ్యులు, శాంతి యూత్ సభ్యులు ప్రతాప్, సురేష్, గోపాల్, శ్రీకాంత్, మోహన్ రెడ్డి, గోపాల్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.chenetamitra.com

## అనాథలకు అన్నదానం..



కోసిగిలో బుట్టా ఫౌండేషన్ సహకారంతో బుట్టా యూత్, శాంతి నగర్ యూత్ సభ్యులు **150** మంది రోగులు, వారి సహాయకులు, అలాగే అనాథలకు అన్నదానం చేశారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని ఫౌండేషన్ ప్రతినిధి ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో బుట్టా యూత్ సభ్యులు సురేష్, శ్రీకాంత్, గోపాల్, వీరేశ్, కోసిగమ్మ, రామకృష్ణ, వీరారెడ్డి పాల్గొన్నారు.



## ఆపన్న హస్తం..

నిర్మల అనే మహిళ భర్తను కోల్పోయారు. ముగ్గురు సంతానం. బ్యాగులు కుట్టగా వచ్చిన కూలితో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. లాక్‌డౌన్ కారణంగా జీవనోపాధి పోయింది. రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదు. పూట గడవడం కష్టంగా మారడంతో స్థానికులు నిర్మల దీనస్థితిని మాజీ ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె బుట్టా ఫౌండేషన్ తరుపున నిర్మల కుటుంబానికి నెలకి సరిపడే నిత్యావసరాలను పంపించారు. రేషన్ కార్డ్, వితంతు పింఛను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

## అనాథాశ్రమానికి నిత్యావసరాలు..

ఎమ్మిగనూరు పట్టణం మిలిటరీ కాలనీలో  బుట్టా యూత్ టీం సభ్యులు గురు రాఘవేంద్ర అనాథాశ్రమానికి **15** కేజీల వంటనూనె డబ్బు, నిత్యావసర సరుకులు అందించారు. కాలనీలోని **50** కుటుంబాలకు **5** కేజీల బియ్యం, కిలో కందిపప్పు పంపిణీ చేశారు. కూలి పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఓ బాలింత కుటుంబానికి పిల్లవాడి పాల ఖర్చుల కోసం రూ.**1500** ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కర్నూలులో డిగ్రీ కళాశాల వ్యాయామ డైరెక్టర్ రూ. **3** వేలు, నిత్యావసరాల కిట్ ఇచ్చారు. పట్టణ శివారులో ఉండే వలస కూలీలు, నిరాశ్రయులకు బుట్టా ఫౌండేషన్ అండగా నిలుస్తుందని బుట్టా ఫౌండేషన్ ప్రతినిధి రఘువీరా తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కుమార్, ఉరుకుందు, కిట్టు, మంజునాథ్, షరీఫ్, మాచాని రాఘవేంద్ర, రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




మిగతా 3వ పేజీలో..

## ఎమ్మిగనూరులో కూరగాయల పంపిణీ..



బుట్టా ఫౌండేషన్ ప్రతినిధులు ఎమ్మిగనూరు 6వ వార్డులోని 200 వలస కూలీలు కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. ఉపాధి కోల్పోయి ఇళ్లు గడవడం ఇబ్బందిగా మారిన కుటుంబాలను ఫౌండేషన్ తరుపున ఆదుకుంటున్నామని ఫౌండేషన్ ప్రతినిధి రఘువీరా తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రఘు, ఉరుకుందు, గోవిందు, శివ ప్రసాద్, శ్రీరాములు, రాము, మహబూబ్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

www.chenetamitra.com

## వ్యవసాయ కూలీలకు కూరగాయల పంపిణీ



ఏపీ కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సూచన మేరకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం అలరుద్దిన్నె గ్రామంలో బుట్టా ఫౌండేషన్ ప్రతినిధి రామారావు వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. సుమారు 200 కుటుంబాలకు కూరగాయలు అందజేశామని ఆయన తెలిపారు.

## క్వారంటీన్ సిబ్బందికి మాస్కులు



కర్నూలులోని 3 క్వారంటీన్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బుట్టా ఫౌండేషన్ మాస్కులు సమకూర్చారు. మలేరియా నివారణ జిల్లా అధికారికి ఫౌండేషన్ మేనేజర్ రాజేష్ కాటన్ మాస్కులు అందజేశారు. బుట్టా యూత్ సభ్యులు కోసిగి గ్రామంలోని వృద్ధులకు బుట్టా ఫౌండేషన్ తరుపున మాస్కులు ఇచ్చారు.

## అనంతపురం జిల్లాలో..

బుట్టా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది బాలింతలు, వారి సహాయకులకు నైటీలు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయ్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఎముకలు, కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ మాచాని సోమనాథ్ గారు హాజరయ్యారు. అమ్మఒడి ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి నేసే కోదండరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రవి కుమార్,బాబావలి, శ్రీమంజుల,హేమ, ఎర్రిస్వామి పాల్గొన్నారు.



for more news click on A.P-kurnool Dist